విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 05,ఫిబ్రవరి 2024

ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే

విశాలాంధ్ర-డోన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను వ్యతిరేఖిస్తూ ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు అన్నారు. ఆదివారం సిపిఐ ఆధ్వర్యంలో డోన్ మండలంలోని దొర పల్లె గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షతన సిపిఐ దొరపల్లె శాఖ కార్యదర్శి కొండయ్య అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు 16 వ వార్డు కౌన్సిలర్ పి .సుంకయ్య లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ బిజెపి పార్టీకి వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, రాయలసీమ కు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని అనేక వాగ్దానాలు చేసినటు వంటి బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ను నట్టేట ముంచిందన్నారు. సీపీఐ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిందని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వంఅధికారంలో వచ్చినప్పటి నుంచి దళితులపై, మైనార్టీలపైన, మహిళ పైన అధికారం మదముతో బిజెపి ప్రభుత్వం దాడులు చేస్తుందని ఆరోపించారు. కరోనా పేరుతో కేంద్ర బిజెపిప్రభుత్వం ప్యాసింజర్ రైళ్లను రద్దుచేసి, వందే భారత్ రైల్లో నడుపుతున్నారన్నారు. ఏ పేదవాడు కూడా వందే భారత్ రైలుని ఎక్కే పరిస్థితి లేదన్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వస్తే రైతులకు అనేక అనేక వాగ్దానాలు చేశారని, రైతులకుపంట ఇన్సూరెన్స్,సబ్సిడీ తక్షణమే అందజేస్తామని ఏ ఒక్క రైతు కూడా ఇవ్వలేదన్నారు. డోన్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంలో మంత్రి బుగ్గన విఫలమయ్యాడన్నారు. రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం దొరపల్లె శాఖలో సిపిఐ పార్టీ శాఖ సభ్యత్వం నమోదు చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వరదరాజులు, సిపిఐ పట్టణ కార్యదర్శి బి. నారాయణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు సిద్దు, వ్యవసాయ కార్మిక సంఘం డోను వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు విజయుడు, పకీరప్ప,లింగన్న తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ప్రారంభమైన వరి నాట్లు

విశాలాంధ్ర-అవుకు : సకాలంలో వర్షాలు పడక ఎస్ఆర్బిసి కాల్వకు నీళ్లు వస్తాయో రావోనన్న అనుమా నాలతో ఖరీఫ్ లో వరి సాగు చేసిన రైతులు అధిక దిగుబడి సాధించిన రైతన్న రెట్టించిన ఉత్సాహంతో రబీలోకి అడుగు పెట్టాడు. అవుకు జలాశయం కింద మరియు బోర్ల కింద జోరుగా వరినాట్లు ప్రారంభమ య్యాయి. ఇప్పటివరకు అనుకున్న వర్షాలు లేకపోయినా కాలువ కు నీళ్లు వస్తాయో లేదో తెలియని పరిస్థితుల నడుమ రైతన్న మొక్కవోని ధైర్యంతో వరి నాట్లు వేసేందుకు సిద్ధపడ్డాడు. సాధారణ పరిస్థితిలో 6500 ఎకరాలు సాగు చేసే వరి రైతు తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల కేవలం 3000 ఎకరాలలో మాత్రమే వరి పంటను సాగు చేసే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా ఖరీఫ్ లో అధిక దిగుబడిన చూసిన రైతన్న రెట్టించిన ఉత్సాహంతో రబీ ని సాగు చేస్తున్నాడు.

పోలీస్ అధికారులకు ఘన వీడ్కోలు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా సాయుధ పోలీసు బలగాలు ఏర్పాటు చేసిన "మొబిలైజేషన్ " ముగింపు కార్యక్రమం, పోలీస్ అధికారుల వీడ్కోలు కార్యక్రమం నంద్యాల పట్టణం లోని జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యాక్రమంలో పాల్గొన్న కానిస్టేబుల్ నుండి ఆఫీసర్ అందరినీ జిల్లా ఎస్పీ అబినందించారు.నంద్యాల జిల్లా నుండి 13 మంది అదికారుల వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఉద్యోగంలో బదిలీలు సర్వసాదారణమని, ఎక్కడ ఉన్న దేవుడు మీ కుటుంబాలను ఆశీర్వదించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ వెంకట రాముడు, ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, డీఎస్పిలు మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాస రావు, వెంకటరామయ్య, శ్రీనివాస రెడ్డి సంతోష్, మారుతీరావు, రంగముని, నంద్యాల జిల్లా ఇన్స్పెక్టర్‌లు, రిజర్వు ఇన్స్పెక్టర్ సుధాకర్, శ్రీనివాసులు, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి పై దృష్టి సారించండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి పై దృష్టి సారించాలని ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి అధికారులకు సూచించారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీడీవో వెంకటరమణారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది అజెండాలోని అంశాలను చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ శాసనస భ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి సహకారంతో గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరిగిందన్నారు. మండలంలోని గ్రామాలలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే ఎమ్మెల్యే సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం అధికారులు మండలంలో తమ తమ శాఖల తరపున జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాసారి ప్రసాద్, జడ్పీటీసి లక్ష్మీదేవి, పంచాయతీరాజ్ ఏఈ కమాల్ సాహెబ్, వ్యవసాయ శాఖ ఏవో కిషోర్ కుమార్ రెడ్డి, హౌసింగ్ ఏఈ రమణారెడ్డి, విద్యుత్ ఏఈ హుస్సేన్ భాష, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామకృష్ణ నాయక్, రాచంరెడ్డి రామ్మోహన్ రెడ్డి తోపాటు మండలంలోని సర్పంచులు,ఎంపీటీసీలు,తదితరులు పాల్గొన్నారు.

30 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని మారుతీ నగర్ లో ఆదివారం కౌన్సిలర్ లాలు ప్రసాద్, వైసీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్ ఆధ్వర్యంలో ఏపీ షాప్ చైర్మన్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సమక్షంలో గౌండ బాబు, ప్రకాశం, కరెంటు రమణ, వంశి, తిరుపాలు, బాలుగ్రామ్, నవీన్, రవి, శ్రీరాములు, గోపాల్, రత్నం, రాజు, జేమ్స్ వీరితోపాటు 30 కుటుంబాలు వైసిపిలో చేరారు. వీరికి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వైసీపీ కండువాలు కప్పి మర్యాదపూర్వకంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మధుసూదన్ రెడ్డి, భాష, చరణ్, ఏసేపు, వైసీపీ జిల్లా యువజన విభాగం కోఆర్డినేటర్ మధుసూదన్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఉస్మాన్ బేగ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గఫార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలన్న సంకల్పంతో పేదలకు ఉచితంగా అందజేసిన ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆర్డిఓ మల్లికార్జున్ రెడ్డి సూచించారు.ఆదివారం మండలంలోని ఇంజేడు,అల్లూరు, మాయలూరు, కొండుపల్లె గ్రామ సచివాలయాల్లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను కోయిలకుంట్ల సబ్ రిజిస్టర్ సర్వేశ నాథ్ రెడ్డితో కలిసి ఆర్డిఓ పరిశీలించారు. పై గ్రామ సచివాలయాల్లో 158 మంది ఇండ్ల స్థలాల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయవలసి ఉంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సాంకేతిక సమస్యలు తరచూ రావడంతో కేవలం 16 మాత్రమే పూర్తి చేశామని సచివాలయ సిబ్బంది ఆర్డిఓ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర - డోన్ రూరల్ : త్వరలో తాగునీటి సమస్య తీరుతుందని మున్సిపల్ చైర్మన్ సప్త శైల రాజేష్ తెలిపారు. ఆదివారం పట్టణం లో పేరంటాలమ్మ గుడి దగ్గర ఉన్నటువంటి పంపు హౌస్ ను మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ జిడిపి నుంచి వస్తున్నటువంటి వాటర్ ను కోటకొండ,ఆగవేలి ప్రాంతంలో పైపుల లీకేజీ వలన మూడు రోజులపాటు పట్టణం లో నీటి ఎద్దడి ఏర్పడిందని మున్సిపల్ డి ఈ రసూల్ ,ఏ ఈ సురేష్ ,ఇంజనీరింగ్ స్టాఫ్ మొత్తం కలిసి రెండు రోజులపాటు పనుల్లో నిమగ్నమై పనిని పూర్తి చేశారని సోమవారం నుండి ప్రజలకు నీటి సమస్య తీరుతుందని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. రెండు రోజుల నుంచి పట్టణంలో ఎక్కడ తాగునీటి సమస్య ఉన్న అక్కడికి ట్యాంకులు పంపించి సమస్యను పరిష్కరించామని సప్తశైల రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమం నందు డిఈ రసూల్ ,ఏ ఈ సురేష్ ,ఫిట్టర్ మధుతదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ పై ఉద్యోగులను మోసగించిన జగన్ ప్రభుత్వం

ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. తిమ్మన్న

విశాలాంధ్ర - నంద్యాల : 2019 మహాపాదయాత్రలో ఆనాటి ప్రతిపక్షనేత, నేటి గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ నెరవేర్చకపోగా ఉద్యోగులను, ఉపాధ్యాయులను ఈ ప్రభుత్వం మోసగించిందని, అటువంటి ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే అర్హత లేదని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. తిమ్మన్న విమర్శించారు. ఈ మేరకు ఆదివారం నంద్యాల పట్టణం నేషనల్ పీజీ కాలేజీ సమావేశ భవన్ నందు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నంద్యాల జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎం. అజం బేగ్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్ 2019 పాదయాత్ర సందర్భంగా అనేక వందలసార్లు అధికారంలోకి వచ్చిన వారంలోపే సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు కావస్తున్నా, రద్దు చేయకపోగా జిపిఎస్ పేరుతో కొత్త నాటకానికి తెర తీసి 13 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లను, వారి కుటుంబ సభ్యులతో కలిపి 70 లక్షల మంది ఓటర్లను మోసం చేశారని, అటువంటి ఈ ప్రభుత్వానికి రాబోయే 2024 సాధారణ ఎన్నికలలో గుణపాఠం నేర్పించడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. అశాస్త్రీయమైన జాతీయ విద్యా విధానం పేరుతో ఆంధ్ర ప్రదేశ్ లో పాఠశాల విద్యారంగాన్ని నిర్వీర్యం చేశారని 3,4,5 తరగతులు విలీనం చేసి ప్రాథమిక పాఠశాలలను చిన్నాభిన్నం చేశారని, ఫలితంగా 9000 పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయని, సుమారు నాలుగు లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలు వదిలివేసి ప్రైవేటు బాట పట్టారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలుగా ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను చెల్లించకుండా సుమారు 30 వేలకోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి పడిందని, వీటి ప్రభావం రాబోయే సాధారణ ఎన్నికల పైన నూటికి నూరు శాతం చూపిస్తామని తెలియజేశారు.రాష్ట్రవ్యాప్తంగా కస్తూర్బా పాఠశాలల ఉపాధ్యాయులకు కనీస వేతనం చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదర్శ పాఠశాలలను పాఠశాల విద్యా రంగంలో విలీనం చేసి జీరో వన్ జీరో (010)హెడ్ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగు లందరికీ ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా సెలవులు, సౌలభ్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను విభజించి పాలిస్తున్న ఈ ప్రభుత్వానికి రాబోయే 2024 సాధారణ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని, ఆ మేరకు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను ఒకే తాటిపైకి తీసుకొని వచ్చి ఉమ్మడి ఉద్యమాలను నిర్మించి క్షేత్రస్థాయిలో ఈ ప్రభుత్వం యొక్క అభివృద్ధి నిరోధక చర్యలను, ఆర్థిక విధ్వంసాన్ని, ప్రకృతి వనరుల దోపిడిని ప్రజలకు వివరించి ప్రచారం చేస్తామని, ఉద్యోగ ఉపాధ్యాయులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు గతంలో మనుగడ సాధించినట్లుగా చరిత్రలో లేదని ఈ ప్రభుత్వం కూడా కాలగర్భంలో కలిసిపోతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్టియు నాయకులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఇక్బాల్, ఎన్నికల అధికారిగా కడప జిల్లా సీనియర్ నాయకులు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కె. బాలగంగి రెడ్డి, ఎన్నికల పరిశీలకులుగా కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్. గోకారి, సీనియర్ నాయకులు వై వెంకట్రామిరెడ్డి, యు. సుబ్బరాయుడు, పి శివ శంకర్, జీవీఎస్ ప్రసాద్ రెడ్డి, జి నాగేంద్ర కుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి పి శివప్రసాద్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే ప్రత్యేక హోదా సాధ్యం

విశాలాంధ్ర-డోన్ : ఏపీకి కాంగ్రెస్ తోనే ప్రత్యేక హోదా సాధ్యమని,వై ఎస్ షర్మిలని సోషల్ మీడియా వేదికగా కించపరిచడం దారుణమని డిసిసి అధ్యక్షుడు జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్,డిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్గనైజేషన్ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మద్దిలేటి స్వామిలు అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్న విభజన చట్టంలోని హామీలన్నీ నెరవేరాలన్న ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. ఆదివారం డోన్ పట్టణంలో నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామితో కలిసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయినప్పటి నుంచి మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు, వైయస్ జగన్ లతో పాటు పవన్ కళ్యాణ్ కూడా పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. ఈ విషయంలో బీజేపీ కూడా నమ్మించి మోసగించిందన్నారు. అసలు బీజేపీ అంటేనే బాబు, జగన్, పవన్ కళ్యాణ్ లు అని ఫైరయ్యారు. వీరంతా మోదీ కాళ్ల ముందు మోకరిల్లిన చేతకాని దద్దమ్మలేనని విమర్శించారు.ఈ ముగ్గురు దొంగలు కూడా ప్రధాని మోడీ ముందు వీరి స్వలాభం కోసం తలలు వంచారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హోదాకు కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం ఎన్ సుబ్బు,డిసిసి కార్యదర్శులు ఎమ్. శ్రావణ్ కుమార్,సి.నాగరాజు,పి. శివ రాముడు,డోన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వై. శేఖర్,డోన్ మండల అధ్యక్షలు వడ్డే రాజశేఖర్,బేతంచెర్ల మండల అధ్యక్షులు రామాంజనేయులు,ప్యాపిలి మండల అధ్యక్షులు శనగల మహేంద్ర నాయుడు, డోన్ మండల యూత్ కాంగ్రెస్ జి నాగరాజు, ప్యాపిలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాసి పోగుల మల్లికార్జున, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సలేంద్ర లక్ష్మన్న,డోన్ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సి. మధు,తెలుగు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపడుచులకు జగనన్న ఆసరా

విశాలాంధ్ర - అవుకు : రాష్ట్రంలోని ఆడపడుచులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆసరాగా నిలిచారని బనగానపల్లె శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో వైయస్ఆర్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బనగాన పల్లి శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ చల్లా విజయభాస్కర్ రెడ్డి,కాటసాని తిరుపాల్రెడ్డి, దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ మంద గురమ్మ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ మండలంలో 575 పొదుపు గ్రూపు మహిళలకు మూడు కోట్ల 39 లక్షలు నాలుగో విడతలో మహిళల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. 6403 మంది పొదుపు మహిళలు లబ్ధి పొందారని అన్నారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం విజయ గోపాల్, వెలుగు సీసీలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో టార్పాలిన్లు పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : ఇండియన్ సొసైటీ, నంద్యాల జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు టార్పాలిన్లు పంపిణీ చేశారు. నంద్యాల పట్టణంలోని సలీంనగర్ ప్రాంతానికి చెందిన మాలన్ బి, షాహీదా, అస్మాలు గుడిసెలో నివసిస్తుండగా వారికి టార్పాలిన్లు పంపిణీ చేశారు. ఈ టార్పాలిన్ల వల్ల వర్షం వచ్చినా కూడా వర్షం నీరు ఇంట్లో పడకుండా కాపాడుతుందని, వీటిని రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా రవి కిషోర్ రెడ్డి పేద కుటుంబాల వారికి టార్పాలిన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్ బాషా, కోశాధికారి నాగేశ్వరరావ్, మండల చైర్మన్ నాగేశ్వర రెడ్డి, వైస్ చైర్మన్ సుహెల్, మండల కోశాధికారి డాక్టర్ సంజీవ్, కౌన్సిలర్ బాసీద్, స్థానిక నాయకులు ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

రెండు లారీలు ఢీ ..లారీ డ్రైవర్ మృతి

విశాలాంధ్ర - బనగానపల్లె: మండలం పరిధిలోని ఇల్లూరు కొత్తపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న లారీని వెనకనుంచి మరో లారీ వేగంగా వచ్చి ఢీకొనడంతో లారి నడుపుతున్న శ్రీనివాసులు అక్కడనే ప్రాణాలు కోల్పోయాడు. ఇతని కడప జిల్లా పులివెందుల వాసిగా గుర్తించారు. ఎస్సై రామిరెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు విచారణ చేస్తున్నారు.

టీడీపీలో భారిగా యువత చేరిక

విశాలాంధ్ర - బనగానపల్లె : తెలుగుదేశం పార్టీలో చేరిన 50 మంది యువకులు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో పలుకూరు గ్రామానికి చెందిన 50 మంది యువకులు తమ కుటుంబాలతో సహా తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి భరోసా ఇచ్చారు.

మహిళల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మహిళలు అన్ని రంగాలలో రాణించేలా ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని ఇబ్బందిగానిపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ సాయి సదన్ సమావేశ మందిరంలో నాలుగో విడత వైయస్సార్ ఆసరా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలో పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే బనగానపల్లె నియోజకవర్గం లోని పొదుపు మహిళలకు వైయస్సార్ ఆసరా కింద రు 133 కోట్లుతో లబ్ధిపొంది ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక అన్నగా తమ్ముడిగా మహిళలకు అండగా ఉన్నాడని వారి అభివృద్ధికై అనుక్షణం పాటుపడుతున్నారన్నారు. దేశంలోని ఏ రాష్ట్రం కూడా మహిళల అభివృద్ధికి ఇన్ని నిధులు ఇవ్వలేదని ఆంధ్రప్రదేశ్ లోనే సాధ్యమైందన్నారు. టిడిపి నాయకులు మహిళల అభివృద్ధిని చూడలేక వైసీపీ పై విమర్శలు చేస్తున్నారన్నారు. పొదుపు మహిళలను మోసం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు దక్కుతుందన్నారు. బాబు షూరిటీ పేరుతో టిడిపి నాయకులు గ్రామాలలో తిరుగుతున్నారని వారిని నమ్మద్దని కోరారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 90 లక్షల మంది పొదుపు మహిళలకు 4 విడతల్లో 25 579 వేలకోట్ల రూపాయలు వైఎస్ఆర్ ఆసరా ద్వారా అందించారన్నారు. మండలంలోని 915 సంఘాలలోని 4200 మంది పొదుపు మహిళలకు నాలుగు విడతల్లో వైయస్సార్ ఆసరా కింద 25 కోట్ల రూపాయలు వచ్చాయన్నారు. సంక్షేమ అభివృద్ధి పనులకు అడుగడుగునా అడ్డుకుంటున్న టిడిపికి బుద్ధి చెప్పి ఆ పార్టీని మాఫీ చేయాలన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగన్ను గుండెల్లో పెట్టుకుని త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం తిరుపాల్రెడ్డి, మండల ఐక్య సంఘం అధ్యక్షురాలు మునేశ్వరి,నాయకులు ఎస్ రామిరెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు ఎస్వీ కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, తిమ్మారెడ్డి,సర్పంచ్‌లుగురువిరెడ్డి,ఈశ్వరయ్య,లక్ష్మీనారాయణ,శివ రాముడు, కోటపాడు రామసుబ్బయ్య,వెంకటసుబ్బయ్య,వెంకటేశ్వర రెడ్డి, పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు నియోజవర్గ పరిధిలోని మిడుతూరు మండలం పీర్ సాబ్ పేట గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో ఆదివారం రెడ్డివారి సోమ సుందర్ రెడ్డి, పుల్లారెడ్డి ,మహేశ్వర్ రెడ్డిస్, దే రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో కి, ఇడమ కంటి రామేశ్వర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, విజయ డైరీ మాజీ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి, శేఖర్, మట్టి వెంకటేశ్వర్లు, ధనుంజయ రెడ్డి, రాజేశ్వరరెడ్డి ,వెంకటరాజు, లక్ష్మయ్య, శివరాజు, రమేష్ బాబు, వెంకటరమణ, గోపాల్ ,మట్టి శివ, శ్రీనివాసులు ,వడ్డే నాగశేషులు, రంజిత్ కుమార్ రెడ్డి ,రామకృష్ణ, తిమ్మప్ప ,చిన్న ఉసనయ్య, మధు, బోయ ఆంజనేయులు, మదన్ మెహన్, మా భాష ,చెట్టుకింద శ్రీనివాసులు దాదాపు 100 కుటుంబాలు పార్టీలో చేరడం జరిగినది. ఈ సందర్భంగా వారికి మాండ్ర శివానందరెడ్డి టిడిపి కండువాలు కప్పి సాధా రంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి, క్లస్టర్ గుండం రమణారెడ్డి, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

గురురాజాలో 22వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ నందుగల శ్రీ గురు రాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానం నందు 22 వసంతోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా, విశిష్ట అతిరథ, మహారథుల సమక్షంలో ఘనంగా నిర్వహించినట్లు స్కూల్ డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పి. దస్తగిరి రెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, స్టేట్ మార్క్ఫెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిసా, డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవికృష్ణ, గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పి.మౌలాలి రెడ్డి పాల్గొన్నారు. అతిథులు జ్యోతి ప్రజ్వలన గావించి 22 వసంతోత్సవ వార్షిక సంచికను ఆవిష్కరించారు.ఎస్ఎస్సి 2022-23విద్యా సంవత్సరంలో 592,591, 589,587,586 ఇలా వరుసగా 570 పైగా మార్కులు సాధించిన 33మంది విద్యార్థులకు నగదు పారితోషికంతో పాటు,ప్రతిభా పురస్కారాలను అందజేశారు.2012-13 విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించి.. అత్యున్నత శిఖరాలను అధిరోహించిన పూర్వ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేసి వారి విజయాలను ప్రశంసించారు. విద్యార్థుల విజయాలకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి నగదు పారితోషకంతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ మా గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ 2002 సంవత్సరంలో 120 మంది విద్యార్థులతో ప్రారంభమైన మా ప్రస్థానం నేడు తల్లిదండ్రుల పూర్వ విద్యార్థుల సహకారంతోనేడు వేలాదిమంది మంది విద్యార్థులకు విద్యా వనముగా విరాజిల్లుతున్నదని, ప్రతి విద్యార్థి అపురూపమే అనే భావనతో మారుతున్న కాలానికనుగుణంగా ఆధునిక టెక్నాలజీతో కూడిన విద్యా విధానాలతో ఒలంపియాడ్, ఐఐటి వంటి అంశాల యందు విజ్ఞులుగా ఎస్ఎస్సి నందు రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాలగా గుర్తింపు తెచ్చుకోవడమే మా నూతన విద్యా విధానాలకు తార్కాణమన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి వారిలో దాగి ఉన్న ప్రతిభా పాట వాళ్లను వెలికి తీయాలనే సదుద్దేశంతో ఈ వార్షికోత్సవాన్ని వారసత్వంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని, విద్యార్థులు అన్ని రంగాలలో విజయాలను సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సందేశాన్ని అందించారు. విద్యా సంస్థ డైరెక్టర్లు పి మౌలాలిరెడ్డి, షేక్షావలి రెడ్డిలు అతిధులకు పూలమాలతో జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 05,ఫిబ్రవరి 2024

విద్యుత్ స్తంభాలతో పొంచి ఉన్న ప్రమాదం

విశాలాంధ్ర - హొలగుంద : హొలగుంద నుండి గజ్జి హల్లి కి పోయే రాస్తా పొలాలలో విద్యుత్ స్తంభాలు ఒరిగి పోవడం వల్ల ప్రమాదం పొంచి ఉన్నదని ప్రజలు ఆరోపించారు. బోరు బావుల సాగునీటి కోసం విద్యుత్ స్తంభాలను అధికారులు పాతి ఉన్నారు. నల్లరేగిడి భూమి కావడంతో మట్టి గట్టిగా ఉండకపోవడంతో వర్షానికి హొరుగాలికి విద్యుత్ స్తంభాలు వరిగాయని ప్రజలు వాపోయారు. భారీ వర్షాల కారణవల్ల వేచిన హొరు రుగాలికి విద్యుత్ స్తంభాలు నేలకూలితే పశువులు కూలి మనసులు విద్యుత్ శాఖకు గురై మరణించే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన చెందారు.విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాలను సక్రమంగా పటిష్టంగా పాతి ఉంటే ఎలాంటి ప్రమాదం జరగపోవచ్చని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ స్తంభాలు ఓరిగాయని ఎప్పుడూ నేలకూలుతాయో చెప్పలేమని ప్రజలు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు విద్యుత్ స్తంభాలు కూలిపోయే కన్నా ముందే విద్యుత్ స్తంభాలను సక్రమంగా పాతాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ ఏయి ఓబులమ్మను వివరణ కోరగా గజ్జి హల్లి కి పోయే వస్తాను 12 విద్యుత్ స్తంభాలు ఒరిగినట్లు గుర్తించామని వెంటనే చర్యలు తీసుకుని సక్రమంగా పాతిస్తామని అన్నారు. ప్రజలు ఎవరు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

కేంద్ర బడ్జెట్ కార్పోరేట్లకు వరం... రైతులకు శాపం

విశాలాంధ్ర - కర్నూలు : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్ ను నిరసిస్తూ కర్నూలు కలెక్టర్ కార్యాలయము ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రులను దగ్ధం చేసి నిరసన తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమానికి డిహెచ్ పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మహేష్ అధ్యక్షతన ఏపీ రైతు సంఘం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు,సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డిలు ముఖ్యులుగా హాజరై వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ రైతులకు నిరాశ కలిగించింది. తమను గుర్తిస్తుందని, వ్యవసాయ పథకాలన్నీ వర్తింప చేస్తారని ఆశతో ఎదురు చూసిన రైతులు భంగపాటుకు గురయ్యారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి (పెట్టుబడి సాయం), ఫసల్ బీమా, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు, రుణ ఉపశమనం చట్టం, ప్రకృతి విపత్తుల సహాయ నిధి, ధరల స్థిరీకరణ నిధి లాంటి పథకాలకు నిధులు పెంచి చోటు కల్పిస్తారని ఆశించిన రైతులకు కేంద్ర ప్రభుత్వం మొండి చెయ్యి చూపింది అని సమగ్ర అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందని, ఇందులో అన్ని వర్ణాల వారు ఉంటారు. కానీ ప్రధానంగా నాలుగు వర్ణాలపై దృష్టి పెంచామని, పేదలు, మహిళలు, యువత, అన్నదాతలు వీరు పురోగమిస్తేనే దేశం పురోగమిస్తుందని 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యాన్ని సాధిస్తామని అనేక ఆకర్షణీయ మాటలు మంత్రి వర్యులు పలికారు. అన్నదాతలైన రైతులకు బడ్జెట్‌లో పొరగబెట్టిందేమీ లేదు. లక్ష్యం లేదు మార్గం లేదు.ఉన్నదంతా ఊకదంపుడు ఉపన్యాసాలతోనే ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ పెట్టారు. ఈ బడ్జెట్ రైతులకు శాపంగాను, కార్పొరేట్లకు వరంగాను మారింది. అందుకే రైతులకు పెద్ద పీట వేశామని చెబుతూనే కార్పొరేట్ రంగానికి ఎర్ర తివాచీ పరిచారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో వ్యవసాయం గణనీయమైన సంఖ్యలో పెరుగుతున్నది. ఈరోజు వ్యవసాయమంటేనే వ్యవసాయమని, అటువంటి వ్యవసాయలో కీలకపాత్ర పోషిస్తున్న రైతుల సంక్షేమానికి,వ్యవసాయాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమని, రైతులను నిర్లక్ష్యం చేయటం తగదని... ఇప్పటికైనా పున:పరిశీలించి మెరుగైన బడ్జెట్‌ను ప్రతిపాదించాలని రుణమాఫీ, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టాన్నిఅమలు చేసేవిదంగా మంత్రి నిర్మలా సీతారామన్ గారు రైతాంగానికి తల్లిగా ఆలోచించి రైతుల ఆత్మహత్యలను ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కర్నూలు నగర కార్యదర్శి చంద్రశేఖర్,ఏపి రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు బి.సురేంద్ర యాదవ్,సీపీఐ నగరసమితిసభ్యులు రామాంజనేయులు, రబియా,విజయ,గిడ్డయ్య, ఆచారి,సీతారామరాజు ఏఐవైఎఫ్ నాయకులు బాబయ్య మొదలగువారు పాల్గొన్నారు.

అదనపు గదులు మంజూరు చేయండి

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని గజ్జహల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అదనపు గదులు మంజూరు చేయాలని ప్రజలు ఆదివారం డిమాండ్ చేశారు.50 లక్షల రూపాయలతో అధునాతన భవనం నిర్మించారని అయితే సిబ్బంది కూర్చుని సమావేశం నిర్మించడానికి ఎలాంటి కమ్యూనిటీ హాల్ లేదని అలాగే ఫార్మసిస్ట్ ల్యాబ్ టెక్నీషియన్లు సేవలు అందించే భవనాలు లేక నానా అష్ట కష్టాలు పడుతున్నారని అన్నారు. కమ్యూనిటీ హాల్ ఫార్మసిస్ట్ భవనం ల్యాబ్ టెక్నీషియన్ భవనం ఇతర భవనాలను అధికారులు నిర్మిస్తే ఎంతో అనుకూలంగా ఉంటుందని ప్రజలు అన్నారు. ఆసుపత్రి పక్కనే ఎంతో విశాలమైన మైదానం ఉందని స్థలం కొరత లేదని అందుకోసం అధికారులు అదనపు గదులు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఒకే గదిలో ఫార్మసిస్టు ల్యాబ్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారని అన్నారు. ఆస్పత్రి ఆవరణ ముందు సిసి రోడ్డు వేయాలని అలాగే ఆసుపత్రి ముందు మలవిసర్జన చేయడం వల్ల కంపు వాసన కొడుతుందని దీనివల్ల అధికారులకు సిబ్బందికి రోగులకు ఇబ్బంది కలుగుతుంది అని అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని వెంటనే ఆసుపత్రికి అదనపు గదులు ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

వాల్మీకుల పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ ఈ నెల 8వ తేదీన పెద్దతుంబళం నుండి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరిగే మహా పాదయాత్రను జయప్రదం చేయాలని వాల్మీకి సంఘం జిల్లా కార్య వర్గ సభ్యులు మదిరె దేవేంద్ర పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలోని వాల్మీకి విగ్రహం వద్ద మహా పాదయాత్ర గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నామన్నారు. రాజకీయ పార్టీలు తాము అధికారంలోకి వస్తే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పుతున్నారని విమర్శించారు. రాజకీయ పార్టీలు వాల్మీకులను ఓటు బ్యాంకుగా చూస్తున్నారే తప్ప తమకు న్యాయం చేయడం లేదన్నారు.వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించే వరకు తమ పోరాటం ఆగదన్నారు.వాల్మీకుల న్యాయ మహా పాదయాత్రను జయప్రదం చేసేందుకు ప్రతి గ్రామం నుండి,ప్రతి ఇంటి నుంచి, ప్రతి వీధి నుంచి అధిక సంఖ్యలో వాల్మీకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు ఆంజనేయ, గణేష్, పంగ రామాంజనేయులు, విరుపాక్షి, గోపాల్, తిక్కన్న, ఆంజనేయులు, వీరేష్, సత్యన్న, గోవిందు, రంగన్న, మొట్రు తిక్కన్న, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇంటి పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర - గోనెగండ్ల : మండల కేంద్రమైన గోనెగండ్ల లో ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జగనన్న ఇంటి పట్టాలు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి, ఎంపీపీ నసీరుద్దీన్, మండల వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ వేణుగోపాల్, చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో రజకులకు ఇంటి పట్టాలు ఇస్తామని మీకు మాట ఇచ్చాను అ మాట ఈ రోజు నిలబెట్టుకున్న రజకులకు గుర్తు చేశారు.అలాగే గోనెగండ్ల లో త్రాగు-సాగు నీటి కష్టాలు ఎక్కువ ఉన్నాయి.రేపు జరగబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ని గెలుపు పించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మన్సూర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు టీ కే బందేనావాజ్, మండల వైసీపీ కన్వీనర్ దొరబాబు,డాక్టర్ శివరాముడు, అడ్వకేట్ సీపీ వెంకటేష్,చాకలి పెద్ద మద్దిలేటి, చాకలి శ్రీనివాసులు, రజకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

సారా బట్టీలపై పోలీసుల దాడులు

విశాలాంధ్ర -కల్లూరు: కొల్లంపల్లి తాండ పరిసర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న నాటు సార స్థావరాలపై ఉలిందకొండ పోలీసులు దాడులు నిర్వహించి ఊట పట్టీలను ధ్వంసం చేశారు. ఈ మేరకు ఆదివారం ఉదయం ట్రైనింగ్ డిఎస్పి వ్. భావనఆధ్వర్యంలో ఉలిందకొండ ఎస్సై నరేష్ సిబ్బంది తో కొల్లంపల్లి తండా గ్రామం చుట్టుపక్కల ప్రాంతాలలో తాండ ప్రజలు కొంతమంది అక్రమంగా నాటు సారా తయారు చేయడానికి ఏర్పాటు చేసుకున్న 9 సారాబట్టీలపై దాడులు నిర్వహించిసుమారుగా 2500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు.2024 సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా నాటుసారా తయారుచేసే చుట్టుపక్కల గ్రామాలలో విక్రయిస్తున్న సమాచారం తెలుసుకొని నాటు సారాను సేవించి కొంతమంది గొడవలకు కారణం అవుతు, కొన్ని సందర్భంగా గ్రామాలలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. సారా తయారు చేయడం, విక్రయించడం మానుకోవాలని హెచ్చరించారు లేని పక్షంలో పీడియాక్టి కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని సూచించారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

- సైనికులా పనిచేసి పార్టీని గెలిపించుకుందాం
- కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి

విశాలాంధ్ర - కల్లూరు : తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికులా పనిచేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు అహర్నిశలు కృషి చేయాలని కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మండల పరిధిలోని పుసులూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం పల్లె ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ప్రభాకర్ రెడ్డి స్వగృహం నుండి ఆత్మీయ సమావేశ ప్రాంగణం వరకు ప్రత్యేక వాహనంలో మేళతాళాలతో సూర్యప్రకాశ్ రెడ్డి గౌరీ చరిత రెడ్డి ప్రభాకర్ రెడ్డి లను అభిమానులు పూల వర్షం కురిపిస్తూ భారీ సంబరంతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల ఆగడాలకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని తెలుగుదేశం పార్టీ అధికారంతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై వైకాపా నాయకులు తప్పుడు కేసులు బెదిరింపులకు పాల్పడి రకరకాల ఇబ్బందులు పెట్టినప్పటికీ ధీటైన సమాధానాలు చెబుతూ వారికి తెలుగుదేశం పార్టీ బలం చూపించడం జరిగిందని త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిపించేందుకు ప్రతి ఒక్కరు తమదైన సలిలో ముందుకెళ్లి ప్రజా ప్రతినిధులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇప్పటికే అధికార పార్టీకి చెందిన అనేకమంది నాయకులు ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీ లో చేరుతున్నారని వలసలు మరింత తీవ్రమవుతాయని కల్లూరు మండలానికి తెలుగుదేశం పార్టీ దశాబ్దాలుగా కంచుకోటగా పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని కల్లూరు మండలానికి పూర్వం తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్క నాయకులు స్వచ్ఛందంగా పాటుపడాలని అధికార పార్టీని సాగనంపి వారి ఆగడాలకు స్వస్తిపలకాలని కోరారు. రేమడూరు, పుసులూరు, చిన్నటేకూరు, బొల్లవరం గ్రామాలకు చెందిన కార్యకర్తలు తెలుగుదేశం కండవని కప్పుకొని పార్టీలో చేరారు.వైసీపీ నాయకులు నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి ,మాజి కేంద్రమంత్రి కోట్ల జయసుర్య ప్రకాష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి, గౌరు చరిత వెంకటరెడ్డి దంపతుల సమక్షం లో తెలుగుదేశం పార్టీ లో చేరారు, వీరందరినీ తెలుగుదేశం పార్టీ కండువ కప్పి ఆహ్వానించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ స్థాయిలోఉన్నకల్లూరుఅర్బన్,కల్లూరు,ఓర్వకల్లు,గడివేముల,పాణ్యం, మండలాల పరిధిలోని అన్ని గ్రామాల టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ అయ్యన్న జీవితం ఆదర్శనీయం... పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: కామ్రేడ్ అయ్యన్న జీవితం ఆదర్శనీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పంది కోన గ్రామంలో అయ్యన్న తొమ్మిదవ వర్ధంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. ముందుగా కామ్రేడ్ అయ్యన్న స్వగృహం నుండి కుటుంబ సభ్యులు పార్టీ శ్రేణులు, గ్రామ పురవీధుల గుండా మేల తాళాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పి.రామచంద్రయ్య మాట్లాడుతూ కామ్రేడ్ అయ్యన్న దొరలకు,భూస్వాములకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటాలు చేపట్టారని గుర్తు చేశారు. గ్రామస్థాయిలో సమస్యలను మొదలుకొని మండలంలోని పేద ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి కామ్రేడ్ అయ్యన్న అనేక ఉద్యమాలు చేపట్టారని గుర్తు చేశారు. పార్టీ శ్రేణులు అయ్యన్న ఆశయసాధనకు ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి మునిస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పి. భీమలింగప్ప,జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, మద్దిలేటి శెట్టి, డి. రాజా సాహెబ్,కారుమంచి,సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ప్రజాసం ఘాల నాయకులు గురుదాస్, కృష్ణయ్య, పెద్ద ఈరన్న, శాఖ కార్యదర్శి జోహారాపురం కాశి, నరసింహులు, అయ్యన్న కుటుంబ సభ్యులు, వైసీపీ మండల కన్వీనర్ కారం నాగరాజు, తెదేపా మండల కన్వీనర్ కడవల సుధాకర్, సిపిఐ నాయకులు పెద్దముని, నరసింహులు, కాసిం,వసంత, పార్టీ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు అండగా ఉంటా

విశాలాంధ్ర - కర్నూలు : తమ పార్టీ డ్రైవర్లకు అన్ని విధాలా అండగా ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టీ.జి భరత్ అన్నారు. నగరంలోని మౌర్య ఇన్‌లో సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై టీ.జి భరత్ చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రైవర్లకు ప్రత్యేక గుర్తింపు ఉండేలా డ్రైవర్స్ దేను ఏర్పాటు చేసేందుకు చంద్రబాబు నాయుడుతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వంలో నిర్వీర్యమైన కార్పోరేషన్లను తమ ప్రభుత్వంరాగానే పునరుద్ధరిస్తామని, కార్పోరేషన్ల ద్వారా అన్ని కులాలకు మేలు జరిగేలా చేస్తామన్నారు. ఇక ప్రమాదవశాత్తు డ్రైవర్లు చనిపోతే ఎంత పరిహారం చెల్లించి ఆ కుటుంబానికి అండగా ఉండాలన్న దానిపై పార్టీ నిర్ణయం తీసుకుంటుందని భరత్ తెలిపారు. ఇక కర్నూల్లో అర్హులందరికీ ఇళ్లు ఇప్పించేందుకు తాను కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఆలయాలు, పర్యాటక ప్రాంతాల్లో డ్రైవర్లు విశ్రాంతి తీసుకునేందుకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేసేందుకు విధానపరమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. 50 ఏళ్లు పూర్తయిన డ్రైవర్లకు ప్రభుత్వం పెన్షన్ వచ్చే విషయంపై ఇతర రాష్ట్రాలలో అమలవుతున్న విధానాలు పరిశీలన చేస్తామన్నారు. దీంతో పాటు డ్రైవర్లకు ప్రత్యేక యాప్ తయారుచేసి ఓలా, ఉబర్ మాదిరిగా ప్రజలకు సేవలు అందించేలా పార్టీ పెద్దలతో మాట్లాడతామన్నారు. తెలుగుదేశం పార్టీకి డ్రైవర్లందరూ మద్దతు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక డ్రైవర్ల భవిష్యత్తు బాగుండేలా మంచి నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కర్నూల్లోని డ్రైవర్లకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తాను అండగా ఉంటానని భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ మగ్దూం మొహిద్దిన్ కి ఘన నివాళి

విశాలాంధ్ర - కర్నూలు : రాష్ట్రోపాధ్యాయ సంఘంవ్యవస్థాపకులు, స్వతంత్ర సమరయోధులు, మహాకవి, కార్మిక నాయకుడు కామ్రేడ్ మగ్దూం మొహిదీన్ 117వ జయంతి సందర్భంగా రాష్ట్రోపాధ్యాయ సంఘం కర్నూలు జిల్లా శాఖ పక్షాన జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కే జనార్ధన అధ్యక్షతన స్థానిక సలాం ఖాన్ ఎస్టియు భవన్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కామ్రేడ్ మగ్దూం మొయిద్దీన్ కి కర్నూలు జిల్లా శాఖ పక్షాన ఘన నివాళి అర్పించడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ ముదసిర అహ్మద్, జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులు సీనియర్ నాయకులు రమేష్ గారు మాజీ రాష్ట్ర కన్వీనర్ షఫీ గారు జిల్లా పూర్వపు ఆర్థిక కార్యదర్శి రాష్ట్ర కౌన్సిలర్ పాలయ్య, జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ దేవదాసు జిల్లా ఉపాధ్యక్షులు ఎం శ్రీధర్ గోవింద నాయక్, సిపిఎస్ కన్వీనర్ గోవిందు, కార్యదర్శుల శేఖర్, వెంకట్ రాముడు సీనియర్ నాయకులు శాంతమూర్తి, రవి ఎస్టియు నాయకులు సురేష్, హతువుల్లా ఖాద్రి, ఇయాదుల్లా ఖాద్రి, అబ్దుల్ గఫార్, అసిఫ్ ఇక్బాల్, జాకీర్ భాష, అశ్వక్ అహ్మద్ లు పాల్గొని ఘన నివాళిని అర్పించడమైనది. వక్తలు మాట్లాడుతూ మొహిద్దిన్ గారి నిడారంబరమైన జీవితాన్ని సమసమాజ స్థాపన విధానాన్ని ప్రగతిశీల భావజాలాన్ని, నిస్వార్థాన్ని, ఉద్యమ స్ఫూర్తిని నేటితరం ఉపాధ్యాయులు అలవర్చుకోవాలని ప్రస్తుత ప్రభుత్వాలు ఉపాధ్యాయ, విద్యార్థి లోకానికి, విద్య వ్యవస్థకు నష్టం కలిగించే విధంగా జీవో నంబర్ 117, జిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టి అమలు చేయడం, ఉపాధ్యాయ నియామకాలలో ఒక వెట్టి చాకిరి విధానంగా ఉండి ఎన్నో త్యాగాల, పోరాటాల, ఉద్యమాల ఫలితంగా రద్దయిన అప్రెంటిస్ విధానాన్ని రాబోవు టీచర్ల నియామకాల్లో తిరిగి ప్రవేశపెట్టడం వంటి ప్రభుత్వ చర్యలను వ్యతిరేకించి ఉపాధ్యాయ వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటితరం ఉపాధ్యాయులపై ఉందని అందుకుగాను ఉపాధ్యాయులు ఉద్యమస్ఫూర్తితో ప్రత్యక్ష ఉద్యమాలలోకి రావాలని పిలుపునిచ్చారు.

చిన్నారులకు అబాకస్ వేదిక్ మాథ్స్ జోనల్ లెవెల్ పోటీలు

విశాలాంధ్ర - కర్నూలు : ఆదివారం కర్నూలు నగరంలోని స్థానిక నంద్యాల చెక్ పోస్ట్ దగ్గర ఉన్న గుడ్ షెపర్డ్ హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అబాకస్, వేదిక్ మాథ్స్ పోటీలకు ముఖ్యఅతిథిగా కల్లూరు ఎమ్ఈఓ జి.శ్రీనివాసులు రావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండే పిల్లల్లో పోటీ తత్వం పెంచుకోవాలని పోటీలలో గెలుపు ఓటమిలనే సమానంగా తీసుకొని ముందుకు వెళ్లాలని, అలాగే చిన్నారులు చిన్నతనం నుండే అబాకస్, వేదిక్ మాథ్స్ నేర్చుకోవడం వల్ల జ్ఞాపకశక్తి, చురుకుదనం, పోటీ పరీక్షలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం పోటీలలో గెలిచిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ శివాంజనేయులు, కర్నూల్ అబాకస్, వేదిక్ మాథ్స్ శిక్షకులు సునీత రెడ్డి, విశ్వం ఎడ్యుకేషన్ ఎడిటెక్ సొల్యూషన్స్ కంపెనీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పుల్లపూరం నీటి కష్టాలు తీరినట్టే

గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండలం పరిధిలోని తెర్నేకల్ గ్రామంలోని మజారా గ్రామం అయినా పుల్లాపు రానికి గత15 సంవత్సరాల నుండి మంచి నీళ్లు లేక ఇబ్బంది పడేవారు. గతంలో వేసిన బోర్లు లో మూడు సంవత్స రాలు తరువాత భూమి లో నీటి శాతం తగ్గి ఆగిపోయాయి.నేను 2021 సర్పంచ్ అయినప్పటినుండి ఆ గ్రామానికి ఎట్టి పరిస్థులలో ఎప్పటినుండో వున్న మంచి నీటి సమస్య ను తీర్చాలని ఒక దృఢకల్పం తో పట్టు వీడని విక్రమార్కు లా మంత్రి గుమ్మనూరు జయరాం గారికి విన్నవించుకొని, వారి సహాయంతో 4 సార్లు బోర్లు వేయించిన చుక్క నీరు కూడా పడలేదు. మంచి నీటి సమస్య ను తీర్చాలని ఒక దృఢకల్పం తో పట్టు వీడని విక్రమార్కులా ఇప్పుడు గ్రామ పంచాయతీ నిధులు తో వేయాలి అని నిర్ణయించుకొని ఈరోజు వేయగా ఇంచున్నార నీళ్లు పడ్డాయ్. ఇంతటితో పుల్లాపురం గ్రామ ప్రజల నీటి కష్టాలు తీరనున్నాయి అని గ్రామ సర్పంచ్ కొనియాడారు. ఈకార్యక్రమంలో నాగిరెడ్డి, కేశవరెడ్డి, సురేష్, బాషా నాగన్న, యేసేపు తదితరులు పాల్గొన్నారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-పత్తికొండ : కరువు సహాయక చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంపన్న గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వర్షా బావ పరిస్థితుల కారణంగా రైతులు సాగు చేసిన ప్రధాన పంటలన్నీ ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కరువు సహాయక చర్యలు తక్షణమే చేపట్టి, పంట పెట్టుబడికి రైతులు తీసుకున్న అన్ని రకాల రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8న ఆర్డీవో కార్యాలయాల ఎదుట జరిగే ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి. రాజా సాహెబ్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పెద్ద ఈరన్న, ఉమాపతి, ఆస్పరి మండల సిపిఐ కార్యదర్శి విరుపాక్షి పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమము

విశాలాంధ్ర - గోనెగండ్ల : ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం లో తహశీల్దార్ వేణుగోపాల్ కు, ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి,ఎంపీపీ నసీరుద్దీన్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మన్సూర్, సింగిల్ విండో ప్రెసిడెంట్ తిరుమల్ రెడ్డి,సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ సభ్యులు టీ కే బందేనావాజ్, పాత్రికేయులు అక్బర్, ఈశ్వర్, కరుణాకర్,గౌసు మెద్దిన్ , మన్సూర్, జనసేనా పార్టీ నాయకులు మీడియా ఇన్చార్జి గానీగ భాషా, మాలిక్, సుభాన్, ఖాసిం వలి, వీఆర్వో నవీద్ పటేల్, రెవిన్యూ సిబ్బంది, అందరూ కలిసి పూలమాల , శాలువా కప్పి సన్మానాలు చేశారు.పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ తహశీల్దార్ వేణుగోపాల్ ఆయురారోగ్యాలు తో, కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని కోరారు.అలాగే గోనెగండ్ల మండలంలో మంచి పేరు ఎలా సంపాదించారు. అనంతపురం లో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నాం అని అన్నారు. కావునా గోనెగండ్ల నుంచి తహశీల్దార్ వేణుగోపాల్ అనంతపురం కు బదిలీ అయ్యారు.ఈ ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలనను గద్దెదింపుదాం

విశాలాంధ్ర - కల్లూరు : జనసేన పార్టీ జెండా ఆవిష్క రణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఆదివారం మండల పరిధిలోని చిన్నటేకూరు గ్రామంలో మండల అధ్యక్షులు యాసపోగు బజారి మిత్రబృందం ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్, పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జ్ చింతా సురేష్ బాబు,పాణ్యంనియోజకవర్గ మాజీఎమ్మెల్యే టీడీపీ పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరు చరితా రెడ్డి లు హాజరై జెండా జనసేన జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్రంలో రాక్షస పాలన నుండి విముక్తి పొందడానికి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి వచ్చే ఎలక్షన్ లో అధికారం చేపట్టే దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో కల్లూరు మండల జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 05,ఫిబ్రవరి 2024

రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా చేయండి

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని ఆయా గ్రామాల్లోని సచివాలయాల్లో చేపట్టిన జగనన్న లేఅవుట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని డీటీ విజయ్ కుమార్ తెలియజేశారు. పట్టణంలోని సచివాలయంలో ఆదివారం జరుగుతున్న రిజిస్ట్రేషన్ను డిటి పరిశీలించారు. స్థానిక సచివాలయాల్లో సర్వర్లు సరిగా పని చేయకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడ్డారు. ఈ సందర్భంగా డిటీ మాట్లాడుతూ గ్రామాల వారిగా జగనన్న లే అవుట్లలోఇళ్లపట్టాలు పొందిన లబ్దిదారులకు రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. విఆర్ఓలు శ్రీనివాసులు,బాబయ్య,సచివాలయ కార్యదర్శి రాజేష్, మధు,కృష్ణమోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం

విశాలాంధ్ర - కోడుమూరు : రాబోయే ఎన్నికల్లో టీడీపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ మహిళా విభాగం ఆర్గనైజింగ్ సెక్రెటరీ కిరణ్మయి అన్నారు. ఆదివారం మండలంలోని వెంకటగిరి గ్రామంలోని సీనియర్ టిడిపి నాయకులు వెంకటగిరి మాజీ డీలర్ చంద్ర అనారోగ్యానికి గురయ్యారని తెలుసుకొని ఆయన నివసానికి చేరుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా కిరణ్మయి టిడిపి నాయకులు చంద్ర దంపతులను శాలువ వేసి ఘనంగా సత్కరించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్ధం కార్యక్రమంతో ఏపీ సీఎం జగన్ వచ్చే ఎన్నికలలో ఘోరంగా ఓటమిపాలై అధికారం వీడెందుకు సిద్ధం అవుతున్నారన్నారు.రాష్ట్రములో టీడీపీ గాలి వీస్తోందని,ప్రజలు టిడిపిని అధికారంలోకి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు.వైసీపీ ప్రభుత్వంలో అరాచకం తప్ప అభివృద్ధి జరిగిందెక్కడా లేదన్నారు.సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసిన పాదయాత్ర సమయంలో ఇష్టరాజ్యం గా ప్రజలకు హామీలు ఇచ్చారు కానీ,అవి నెరవేర్చిన దాఖలు లేవన్నారు. అభివృద్ధి అంటే కేవలం బటన్ నొక్కడం కాదన్నారు. రాష్ట్రంలో టిడిపి హాయంలోనే సమగ్ర అభివృద్ధి జరిగిందన్నారు. అనంతరం గ్రామంలోని ఎంపిటిసి సుజాత నివాసానికి వెళ్లి ఆమెతో కాసేపు ముచ్చటించారు.అనంతరం గ్రామంలోని గిడ్డాంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో పూర్ణచంద్రరావు, తులసి,షఫీ,నారాయణ,గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

అద్దె భవనంలో లైబ్రరీ

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద ప్రభుత్వ లైబ్రరీ అద్దె భవనంలో కొనసాగుతుంది. జ్ఞానబండారంగ ఉండే లైబ్రరీకి పక్కా భవనం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పాత భవనంలో లైబ్రరీ కొనసాగుతుంది. రెగ్యులర్ లైబ్రరీ అధికారి ఉన్నప్పటికీ ఆలూరు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నాడు లైబ్రేరియన్ లేక పుస్తకాలు అందుబాటులో లేక చదవలేక పోతున్నామని విద్యావంతులు ఆరోపించారు. పుస్తకాలు గదికి ఎప్పుడు తాళం వేసి ఉంటుంది అని లైబ్రేరియన్ ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారు. సిబ్బంది నాగరాజు మాత్రమే లైబ్రరీని రోజు తెరిచి ఉంచడం వల్ల కేవలం రోజువారి పత్రికలను చదివి ప్రజలు వెళ్లిపోతున్నారు. లైబ్రరీకి కొత్త భవనం నిర్మించడానికి అప్పటి లైబ్రేరియన్ లు పంచాయతీ అధికారులకు రెవెన్యూ అధికారులకు ఎన్నోసార్లు విజ్ఞాపన పత్రాలను సమర్పించారు. సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు జిల్లా గ్రంథాలయ చైర్మన్, కార్యదర్శి చర్యలు తీసుకొని లైబ్రరీకి పక్కా భవనం నిర్మించాలని అలాగే రెగ్యులర్ లైబ్రేరియన్ ను నియమించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే

విశాలాంధ్ర - బనగానపల్లి : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేవలం తెలుగు దేశం పార్టీతో సాధ్యమని అందుగ్గాన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకురావాలని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పలుకూరు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమ నిర్వహించారు. పలుకూరు గ్రామానికి చేరుకోగానే మాజీ మండల అధ్యక్షుడు అంబాల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి పూలమాలలతో సన్మానించారు. అనంతరం గ్రామంలోని ప్రజా వేదిక వద్ద టిడిపి మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స గురించి వివరించారు. అలాగే వైసిపి ప్రభుత్వం వచ్చాక రంజాన్ తోఫా, క్రిస్టమస్ గిఫ్ట్, సంక్రాంతి కానుక పేదలకు ఇవ్వడం లేదని బస్సు చార్జీల పెంపుదల కరెంటు చార్జీలు ఏకంగా తొమ్మిది సార్లు పెంచాడని విమర్శించారు. 2024 సంవత్సరం ఎన్నికల్లో బనగానపల్లి నియోజకవర్గంలో, రాష్ట్రంలో టిడిపి పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్జున్ రెడ్డి, చెల్లా మద్దిలేటి, శంకర్, చల్లా రమణ, ఎంపీటీసీ శీను, వేణు, వై లక్ష్మయ్య,పిపి మురళీమోహన్ రెడ్డి, గ్రామ ప్రజలు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

వైయస్సార్ ఆసరా పథకం ప్రారంభం

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె పట్టణంలోని పొదుపు భవనంలో నాలుగో విడత వైయస్ఆర్ ఆసరా పథకాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బనగానపల్లె మండలం లో 1504 పొదుపు సంఘాలకు 43 కోట్ల 23 లక్షల 59 వేల 145 రూపాయలు రుణమాఫీ జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటసాని ఓబుల్ రెడ్డి, ఎంపీడీవో శివరామయ్య, ఏపీఎం తిరుపాల్ రెడ్డి, ఎంపీపీ మానసవీణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ దివనమ్మ, తెలుగు సిసి పొదుపు సంఘాల లీడర్లు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

టీడీపీకి భారీ షాక్

వైసీపీలో చేరిన హనుమంతగుండం టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని హనుమంతగుండం గ్రామంలో టిడిపికి భారీ షాక్ తగిలింది. గ్రామ టిడిపి నాయకులు బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో ఆదివారం వైసీపీలో చేరారు.గ్రామ టిడిపి నాయకులు మురళీకృష్ణ రెడ్డి, హుస్సేన్ పీరా, గంగరాజు, పుల్లయ్య తదితరులను బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ రామిరెడ్డి, కోటపాడు రామ సుబ్బయ్య, మండల ఉపాధ్యక్షులు ఎస్వీ కృష్ణారెడ్డి, సర్పంచ్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

సియస్ఐ చర్చిని సందర్శించిన ఎమ్మెల్యే అభ్యర్థి

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని సి.యస్.ఐ చర్చి నందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దార సుధీర్ ఆదివారం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ కమిటీ వారితో ప్రత్యేకంగా సమావేశమై పరిచయం చేసుకున్నారు. సి.యస్.ఐ చర్చి డీనరీ చైర్మన్ రెవ.మైకేల్ శ్యాంసుందర్ చే ప్రత్యేక ప్రార్థనతో దైవ ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గా నా గెలుపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. సంఘ సభ్యులతో ఆత్మీయ పలకరింపు అనంతరం డాక్టర్ సుధీర్ దారను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, నంద్యాల జిల్లా శాప్ కో-ఆర్డినేటర్ స్వామిదాసు రవి కుమార్, జాన్ క్రిషోష్టం, కౌన్సిలర్ అబ్దుల్ రవూఫ్,సెక్రెటరీ జాన్ క్రిషోష్టం,ట్రెజరర్ లింగం జయ చంద్ర,కౌన్సిల్ మెంబర్ అమల్ రాజ్,డాక్టర్ శ్రీకాంత్, ఫ్రాన్సిస్, శాంతిరాజు, దేవకుమారి, నంది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ బద్దుల శ్రీకాంత్, వైసిపి నాయకులు రజిని కుమార్ రెడ్డి,చల్లా శివారెడ్డి తదీతరులు పాల్గొన్నారు.

క్రాప్ హాలిడే వల్ల రైతులకు కష్టాలు

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలో తుంగ భద్ర ఎల్ఎల్సీ దిగువ కాలువ ప్రవహించడం వల్ల ఆయకట్టు పొలాలు నీటితో తడిచి పంట లతో కళకళలాడేవి తుంగభద్ర డ్యాం పైగా భాగంలో తక్కువ వర్షపాతం కురవడంతో తుంగభద్ర డ్యామ్ లో కేవలం 105 టిఎంసిల నీరు మాత్రం నిల్వ చేరాయి. తుంగభద్ర బోర్డు అధికారులు ప్రజా ప్రతినిధులు ఉన్న నీటిని సరిపడే విధంగా ఖరీఫ్ సీజన్ కు మాత్రమే నీటిని డిసెంబర్ నెల వరకు విడుదల చేసి డ్యామ్ లో నీటిని లభ్యత తక్కువగా ఉండడంతో రబి సీజన్ కు క్రాప్ హాలిడే ప్రకటించారు. ఖరీఫ్ సీజన్లో మాత్రమే ఆయకట్టు పొలాల్లో వరి పంటలను రైతులు పండించారు. రబి పంటకు సాగునీరు లేకపోవడంతో బియ్యం ధరలు భారీగా పెరిగాయి దీనితో సామాన్య ప్రజలు కొనలేక పోతున్నారు. డ్యామ్ లో నీరు నిలవలేక రబి సీజన్లో రైతులు ఆయకట్టు పొలాల్లో వరి, పొద్దుతిరుగుడు, వేరుశనగ, పత్తి, మిరప పంటలను పండించలేకపోవటంతో కోట్లాది రూపాయల ఆర్థిక నష్టం జరిగిందని రైతు సంఘం నాయకులు ఆరోపించారు ఎల్ఎల్సి దిగివ కాలువ లో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో కాలువ వెలవల పోతుంది నీటి కోసం మూగజీవాలు, వన్యప్రాణులు తాగునీటి కోసం అల్లాడుతున్నాయి. పశువులకు త్రాగునూరు లేక ఇంటి వద్ద లేక బోరు బావుల వద్దకు తీసుకువెళ్లి పశువులకు నీటిని త్రాగిస్తున్నామని పశువుల యజమానులు తెలిపారు. రబి పంటలు ఉంటే రైతులకు, వ్యవసాయ కూలీలకు, మహిళలకు చేతినిండా పని ఉండేదని ఉపాధి దొరికేది అయితే దిగువ కాలువలో నీటి సరఫరాను అధికారులు పూర్తిగా నిలిపివేయడం రబి పంటను రైతులు పంటలను పండించకపోవడంతో ఉపాధి లేక ప్రజలు బెంగళూరు, గుంటూరు, నంద్యాల, హైదరాబాద్ వంటి పట్టణ ప్రాంతాలకు పిల్లాపాపలతో తట్టబుట్టనెత్తుకొని వలస వెళ్లారు ఉపాధి పనులు ఉన్నప్పటికీ సరైన వేతనాలు అందడం లేదని ఉపాధి కూలీలు వాపోయారు. డ్యామ్ లో పూర్తిస్థాయిలో నీటి నిల్వ ఉండి ఉంటే రబి పంటకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడేది కాదు కాల్వకు నీటి సరఫరా నిలిపివేయడం వల్ల పంటలు వేయలేక ఆయకట్టు భూములు బీ డుగ మారాయి. పంటలతో కలకలలాడే ఆయకట్టు భూములు నేడుబీ డుగా మారడమే కాక పశువులు గొర్రెలు మేకల ఆహారంగా మారిందని ఆయకట్టు రైతులు పేర్కొన్నారు. రైతుపై ఎందరో ఆధారపడి బ్రతుకుతున్నారని పంటలకు నీరు లేక తాము దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ఆయకట్టు రైతులు వాపోతున్నారు. రబి పంటలు లేక బియ్యం, పశుగ్రాసం ధరలు ఆకాశానంటాయి క్వింటాల్ సోనామసూరి మేలు రకం బియ్యం 5300 అమ్ముడయ్యాయి అలాగే ఎకరా వరిగడ్డి 4000 వరకు అమ్ముడు అయిందని ఆయకట్టు రైతులు తెలిపారు. పశువులకు పశుగ్రాసం కోసం పశువుల యజమానులు నానా అవస్థలు పడి ముంజ జాగ్రత్తగా వరిగడ్డిని కొనుగోలు చేశారు. రెండు సీజన్లో రైస్ మిల్లర్లు పనిచేసేవి దీని ద్వారా హమాలీలకు ఎంతో ఉపాధి దొరికేది అయితే ఒకే సీజన్ లో మిల్లర్ నడిచిందని ఇప్పుడు ఉపాధి లేక పని లేక రోజు వృధాగ ఉన్నామని రైస్ మిల్ హమాలీలు, కాటా హమాలీలు వాపోయారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర జలజలవనురల శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని వర్షాకాలంలో వృధాగా సముద్రపాలవుతున్న వరద నీటిని అడ్డుకొనిసమాంతర భారీ సాగునీటి ప్రాజెక్టులను నిర్మిస్తే భవిష్యత్తులో ప్రజలకు త్రాగు సాగునీటికి ఇబ్బంది ఉండదని అందుకోసం ముందడుగు వేయాలని మండల ప్రజలు ఆయకట్టు రైతులు రైతు సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఎన్ని అడ్డంకులు వచ్చినా.. వచ్చేది మేమే

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : నంద్యాల జిల్లా కేంద్రంలో శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డికి ఎన్ని అవమానాలు అడ్డంకులు వచ్చిన నిరంతరం ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని నంద్యాల మండల సోషల్ మీడియా ఇన్చార్జి దూదేకుల కాశీం తెలిపారు.ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం నందు ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు వారి సమస్యలను నెరవేరుస్తున్న ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆయన ఆశలను నెరవేరుస్తామని నంద్యాల మీడియా ఇన్చార్జి కానాల దూదేకుల కాశీం పేర్కొన్నారు. ముఖ్యంగా జరుగుతున్న పరిస్థితులలో గోకుల్ కృష్ణారెడ్డి అలాగే ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డిపై ఎటువంటి ఆధారాలు లేకపోయినా విమర్శించుకోవడం చాలా విడ్డూరంగా ఉందని నంద్యాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతము నంద్యాల ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి తన వ్యతిరేకత గ్రూపులైన గోకుల్ కృష్ణారెడ్డి అలాగే మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వర్గాలను పట్టించుకోకుండా ప్రజల కోసము నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టానని ఎమ్మెల్యే చెబుతున్నారు.కానీ నంద్యాల మండలం భీమవరం గ్రామానికి చెందిన గోకుల కృష్ణారెడ్డి గత 20 రోజుల నుంచి ఎమ్మెల్యే పై వ్యక్తిగత విమర్శలు చేస్తూ వైఎస్ఆర్ పార్టీకి కలిసొచ్చే అవకాశం లేకుండా ఎమ్మెల్యే పై వ్యక్తిగతంగా విమర్శించడం చాలా విడ్డూరంగా ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారనీ నంద్యాల సోషల్ మీడియా దూదేకుల కాసిం పేర్కొన్నారు. ఇప్పటికైనా వైఎస్ఆర్ పార్టీ అధిష్టాన వర్గం నంద్యాల జిల్లా నంద్యాల కేంద్రంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుచున్నారు. ఏది ఏమైనా వైఎస్ఆర్ పార్టీ వ్యక్తిగత విభేదాల వల్ల తెలుగుదేశం పార్టీ విజయం సాధించేందుకు వరి అనుచరులు ముందు సాగుతున్నారని బహిరంగంగా చర్చలు జరుగుతున్నాయి. అందువల్ల ప్రధానంగా గోకుల్ కృష్ణారెడ్డి ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ వల్ల వైయస్సార్ పార్టీకి నష్టం వాటిల్లే అవకాశం ఉందని నంద్యాల నియోజకవర్గ ప్రజలు గ్రామ గ్రామాన చర్చించుకోవడం అధిష్టాన వర్గానికి తలనొప్పిగా మారింది.

వైసీపీకి భారీ షాక్

20 ఏళ్లుగా శిల్పా వెంట నడిచిన నాయకులు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం 9వ వార్డు గుడిపాడిగడ్డ టీడీపీ నాయకులు బోయ రామకృష్ణ, గాజుల శ్రీను, మిడత మురళి, గాజుల రవి, పురుషోత్తం, నాగరాజుల ఆధ్వర్యంలో దాదాపు రెండు వందల మంది, 2వ వార్డు మల్దార్ పేట నుండి నబిరసుల్, ఖాజా, కుమార్, మురళి, మాబు తమ అనుచరులు దాదాపు రెండు వందల మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి, టీడీపీ నంద్యాల ఇంచార్జ్ ఎన్ఎండి ఫరూక్ వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ తెలుగుదేశం పార్టీ సముచిత స్తానం కల్పిస్తుందన్నారు. అరాచక పాలనకు అంతం చేయాలంటే మరో రెండు నెలల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా, ఫరూక్ ను నంద్యాల ఎమ్మెల్యేగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఫరూక్ మాట్లాడుతూ ఎలాంటి అభివృద్ధి చేయకుండా ప్రజలపై అధిక భారాలు మోపుతున్న వైసీపీ ప్రభుత్వానికి గుణపాటం చెప్పడానికి ప్రజలు సిద్ధమయ్యారన్నారు. టిడిపి గెలిస్తేనే యువతకు ఉపాధి అవకాశాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ముల్లా ఇలియస్, 2వ వార్డు నాయకులు మహబూబ్, జైలాన్, కొమ్మ హరి, రసూల్, పుంగ జాకీర్, ఉప్పరి సురేష్, ఉప్పరి సుబ్రమణ్యం, మాజీ కౌన్సిలర్లు మిద్దె హుస్సేనీ, దస్తగిరి, కామిని మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా యువత క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర - నంద్యాల : దేశవ్యాప్తంగా యువత క్రీడల్లో రాణించాలని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని క్రీడా మైదానాల్లో యువతతో చిట్, చాట్ మాట్లాడారు. క్రీడల్లో యువతకువన్న మక్కువను కళ్ళారా చూసి వారితో కాసేపు క్రీడల్లో పాల్గొన్నారు.అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని ఎవరెవరికి ఏ క్రీడల్లో నైపుణ్యం,ఆసక్తి వుందో అడిగి తెలుసుకున్నారు. క్రీడలు ఆడేందుకు సమస్యలు ఏమైనా ఉంటే తనదృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు యువతకు క్రీడలు ఎంతో అవసరమన్నారు. దేశ వ్యాప్తంగా యువత క్రీడల్లో రాణించాలన్నారు. యువత క్రీడల్లో రాణించి దేశానికి,పుట్టిన గడ్డకు మంచిపేరు తీసుకొని రావాలన్నారు. క్రీడాకారుల్లో ఎందరో నైపుణ్యం ఉన్నా కుటుంబ పరిస్థితుల వల్ల ఉన్నతస్థాయికి చేరుకొలేకపోతున్నారని, లక్షం సాధించాలనుకునే క్రీడాకారులకు తనవంతు సహాయం అందిస్తామన్నారు. క్రీడల్లో మంచి నైపుణ్యం వున్నవారికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. కాసేపు సరదాగా వారితో క్రికెట్ ఆడి వారిని ఉత్సాహ పరిచారు ఇకపై వారంలో ఒక్కరోజైనా మీతో పాటు క్రీడల్లో పాల్గొంటానని అన్నారు. ఆయన వెంట బిజెపి పట్టణ అధ్యక్షులు కసెట్టీ చంద్రశేఖర్, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

విశాలాంధ్ర - బనగానపల్లె : దేశంలో పేదల అభ్యున్నతి కోరి సుస్థిర పాలన అందించేది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని, ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని బనగానపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాట్ల శ్రీరాములు యాదవ్ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వకుండా మోసం చేశాయని అన్నారు.వైయస్ షర్మిల ప్రత్యేక హెూదాను డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్షకు పూనుకోవడం అభినందనీయమన్నారు.

అహెూబిలేశుని దర్శించుకున్న ఏపీఎస్సీడీసీఎల్ ఫైనాన్స్ డైరెక్టర్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహెూబిలం లక్ష్మీనరసింహస్వామిని ఏపీ ఎస్పీడీసీఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ వివిన్ బాబు ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయన రాక సందర్భంగా ఎగువ, దిగువ అహెూబిలాల్లో ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఎగువ అహెూబిలంలో స్వయంభుగా వెలసిన నరసింహ స్వామి, చెంచులక్ష్మి అమ్మవార్లను, దిగువ అహెూబిలంలో వెలసిన ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.జిపిఏ సంపత్, ఓఎస్డి శివ ప్రసాద్ లను అహెూబిల క్షేత్రం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆళ్లగడ్డ విద్యుత్ శాఖ డిఈఈ రవికాంత్ చౌదరి ఉన్నారు.

అబాకస్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని రాజేశ్వరి

విశాలాంధ్ర - కోడుమూరు : కర్నూలు పట్టణంలోని గుడ్ షప్పర్డ్ స్కూల్ లో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన అబాకస్ మరియు వేదిక్ పోటీల్లో కోడుమూరు పట్టణానికి చెందిన న్యూ విశ్వవాణి స్కూల్ విద్యార్థిని టి రాజేశ్వరి అత్యంత ప్రతిభను కనబరచి తన సత్తా చాటింది. జిల్లా వ్యాప్తంగా సీనియర్ లెవెల్ లో ఎందరో విద్యార్థులను దాటి ఫైనల్ లో నాలుగో స్థానంతో నిలిచిన విద్యార్థిని టి రాజేశ్వరికి కన్సోలేషన్ బహుమతి ప్రదానం చేశారు.న్యూ విశ్వవాణి స్కూల్ మేనేజ్మెంట్ ఖలీల్,శ్రీనివాసులు,గిడ్డయ్య విద్యార్థినికి అభినందించారు. విద్యార్థినికి ఆబాకస్ పోటీలో మెలకువలు నేర్పించిన ఉపాధ్యాయునీలు శిరీష,రాబియా,రిజ్వానాలను స్కూల్కరస్పాండెంట్ఖలీల్ అభినందించారు.

సమస్యలను తెలుసుకునేందుకే చాయ్ పే చర్చ

టీడీపీ నంద్యాల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం నడిగడ్డలో ఆదివారం చాయ్ పే చర్చ నడిగడ్డకు చెందిన నాయకులు ఎస్ కే ఎక్బాల్, షేక్ అక్బర్ ల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అక్కడి స్థానికులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వివిధ వర్గాలతో, మైనార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి స్థానికులు నడిగడ్డకు చెందిన అబ్దుల్ గఫార్ తనకు మూలమట్టం వద్ద సర్వేనెంబర్ 1800, 1799, 1799/1 లో మొత్తం 72 సెంట్ల స్థలం ఉందని, అందులో 1799/3 సర్వే నెంబర్ కింద మాకు తెలియకుండానే మాజీ కౌన్సిలర్ భీమునిపల్లె వెంకట సుబ్బయ్య అనే వ్యక్తికి 16.5 సెంట్లు ఆన్లైన్లో ఎక్కించడం జరిగిందని, తమ్ముకు చెందిన పొలం పొలాన్ని వారు ఎట్లా సర్వే చేసుకుంటారు అని సర్వే అధికారులు వీఆర్వో తమకు పిలవకుండానే సర్వే చేసినట్లు రికార్డులు పుట్టించారని ఆన్లైన్ లో అడంగల్ లో కూడా కంప్యూటర్ లో ఆయన పేరు ఎక్కించి తమకు మోసం చేశారని, వీటికి కారకులైన రెవెన్యూ అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఇలా అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు నాయకులు పేదల ఆస్తులను కబ్జా చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవి వారికి అండగా ఉండడం ఎంతవరకు న్యాయ సమంజసమని ప్రశ్నించారు.ఈ సమస్యను వదిలే ప్రసక్తి లేదని,అధికార పార్టీ నాయకులు కౌన్సిలర్లు ఉన్నది ప్రజా సమస్యలను పరిష్కరించేందుకా లేక ప్రజల ఆస్తులను దోచుకోవడానికా అని ఆయన నిలదీశారు. నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ఇటువంటి వారికి అక్కున చేర్చుకొని కాపాడడంలోని అంతరమేమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఫరూక్ అనుచరులు టీడీపీని వీడి వైసీపీలో చేరిక

మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపిలో చేరిక



విశాలాంధ్ర - నంద్యాల : మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో వైకాపా నాయకులు ఆల్తాఫ్ అధ్వర్యంలో 3వ వార్డుకు చెందిన టిడిపి నాయకులు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి అభినందించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చడమే కాకుండా సంక్షేమ అభివృద్ధిగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దారని అలాగే నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి 2019 ఎలక్షన్లలో గెలిచినప్పటి నుండి ప్రతి గడప తిరుగుతూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారని మేము వారి వెంటే ఉంటామని వచ్చే ఎలక్షన్లలో కూడా ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఓల్డ్ టౌన్ 3వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు అల్తాఫ్ అధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. గతంలో 3వ వార్డు టీడీపీ కంచుకోటగా ఉండేదని అయితే ఆ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైసిపి జెండాను ఎగురవేశామన్నారు. వీరంతా వైఎస్సార్ పార్టీని గెలిపించాలని, కష్టపడి పనిచేసి, పార్టీ ఉన్నతికి కృషి చేయాలని కోరారు. జగన్ మోహన్ రెడ్డి మరోసారి సీఎం గా అలాగే శిల్పా రవి రెడ్డి ఎమ్మెల్యేగా, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. జగన్ మోహన్ రెడ్డి మార్గ నిర్దేశంలో నడుస్తూ మరోసారి రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించాలని ఆకాంక్షించారు.త్వరలోటీడీపీ నుండి అత్యధికంగా వైసీపీలోకి రానున్నారని తెలిపారు.

క్షణికావేశమే అనర్థాలకు మూలం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మానవుని క్షణికావేశమే ఎన్నో నేరాలకు మూలమని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఉప కారాగారాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ జైల్ పరిసరాలను, భోజనశాలను పరిశీలించారు. అలాగే రిమాండ్ ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్థోమత లేని రిమాండ్ ఖైదీలకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ ,ఎస్టీలతో పాటు మూడు లక్షల రూపాయల లోపు వార్షిక ఆదాయం ఉన్నవారికి ఉచిత న్యాయ సహాయం కల్పిస్తామన్నారు. ప్రతి నేరాలకు క్షణికావేశమే మూలమని అందువల్ల వ్యక్తులు ఆవేశాన్ని నియంత్రించుకోవాలన్నారు. తాను ఈ విషయాలను పరిశీలించేందుకు జిల్లా వ్యాప్తంగా కారాగారాలను తనిఖీ చేస్తున్నానన్నారు. ఇప్పటివరకు ఏ కారాగారంలోనూ బాల నేరస్తులు లేరన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ శల్వంత్, సబ్ ప్యానల్ న్యాయవాది షాహినా బేగం ఉన్నారు.

టీడీపీ జనసేన కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

విశాలాంధ్ర - మంత్రాలయం : నియోజకవర్గం మంత్రాలయం మండలం లక్ష్మా రీ గ్రామంలో జనసేన పార్టీ మండల నాయకులు ఏసోబు ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఇన్చార్జ్ బి.లక్ష్మన్న పాల్గొని జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. తదనంతరం జనసేన పార్టీ ఇన్చార్జి బి.లక్ష్మన్న మాట్లాడుతూ త్వరలో జరగబోవు ఎన్నికల్లో జనసేన పార్టీ కార్యకర్తలు టిడిపి పార్టీ కార్యకర్తలు కలిసి ఐకమత్యంగా జనసేన టిడిపి పార్టీ ప్రభుత్వం స్థాపించే విధంగా అందరూ సైనికు లా పనిచేయాలని కార్యకర్తలకు లక్ష్మణ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఏసోబు, గోపాల్, రమేష్, వీరారెడ్డి, ప్రసాద్, రాజు, బివి రవిచంద్ర, నరసింహులు,టిడిపి నాయకులు నరసింహులు, నారాయణ, నాగేంద్ర, రామాంజనేయులు, బొజ్జప్ప, చిదానంద, మరియు జనసేన టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.